

నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
ఆదివారం 9-3-2025 పేజీలు 14
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం

## అగ్ని ప్రమాద బాధ్యులకు
# నోటీసులు జారీ చేయాలి

### పర్యావరణానికి విఘాతం కలిగించినందుకు జరిమానాకు ఆదేశం

### కైలాసగిరి ఘాట్ రోడ్డు లో డబుల్ డెక్కర్ బస్సులు : విఎంఆర్‌డిఎ ఛైర్‌పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్



**విశాఖపట్నం, మార్చి 8, మేజర్‌న్యూస్**

కైలాసగిరిపై నిన్న జరిగిన అగ్ని ప్రమాద కారకులకు జరిమానా విధించి నోటీసులు జారీ చేయాలని విఎంఆర్‌డిఎ ఛైర్పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. శనివారం ఉదయం కైలాసగిరి పై అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరించిన రోప్ వే సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని, పర్యావరణానికి విఘాతం కలిగేలా వ్యవహరించిన వారికి జరిమానా విధించాలని ఆదేశించారు. రోప్ వే నిర్వహణ సామర్థ్య ధ్రువపత్రాలు సమర్పించిన తదుపరి మాత్రమే కేబుల్ కార్ తిరిగేందుకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించి వేసవి నాటికి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వేసవిలో పర్యాటకులు తాకిడి అధికంగా ఉంటుందని కనుక మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని సూచించారు. కైలాసగిరి ప్రవేశ ద్వారం వద్ద కొండపై ఉన్న అన్ని అంశాలతో కూడిన మ్యాప్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కైలాసగిరి పై మరిన్ని అడ్వంచర్ జోన్‌లు మిగతా 2లో

# చంద్రబాబు కాలనీలో యథేచ్ఛగా ప్రభుత్వ భూమి ఆక్రమణలు

### ఇది నాకు, అది నీకు అన్నచందంగా నాయకులు వాటాలు -చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు





**నెల్లిమర్ల, మార్చి 8, మేజర్‌న్యూస్:**

నెల్లిమర్ల పట్టణంలోని చంద్రబాబు కాలనీలో యథేచ్ఛగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తున్నారు. ఇది నాకు అది నీకు అని కూటమి నాయకులు ప్రభుత్వ భూమిని పప్పు బెల్లాల మాదిరిగా పంచుకుంటున్నారు. కొంతమంది ఎటువంటి పట్టాలు లేకుండా భారీ ఇళ్ల నిర్మాణాలకు తెరతీశారు. ఇళ్ల నిర్మాణాలు అడ్డు కోవడానికి వెళ్లిన రెవెన్యూ సిబ్బందిని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. ఇవేవి పట్టనట్లు నగర పంచాయతీ టౌన్ ప్లానింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారు. కొసమెరుపు ఏమిటంటే ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేపట్టిన షెడ్లకు నగర పంచాయతీ అధికారులు ఇంటి పన్ను విధించారు. వివరాల్లోకి వెళితే... పట్టణంలోని చంద్రబాబు కాలనీలో సర్వే నంబర్ 60 లోని 1.17 ఎకరాల విస్తీర్ణం గల బంటా(కొలను)ను అక్రమార్కులు జేసీబీలతో పోటా పోటీగా చదును చేశారు. ఉత్తరం గట్టును ఒక పార్టీ నాయకులు, తూర్పు గట్టును మరో పార్టీ నాయకులు చదును చేసి, ఆక్రమించారు.

**రెవెన్యూశాఖ చర్యలు సరే: టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలేవి?**

చంద్రబాబు కాలనీలోని ప్రభుత్వ స్థలం ఆక్రమణపై తహశీల్దార్ సుదర్శనరావు శనివారం స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు ఆర్ ఐ వేణుగోపాల్, వీఆర్వోలు గోవింద్, వెంకటలక్ష్మి, వెంకటరమణ, విఆర్ఏ సూరిబాబు సదరు స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఆక్రమణకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణపై రెవెన్యూ శాఖ నగరపంచాయతీ టౌన్ ప్లానింగ్ అధికారులు, పోలీసులకు సమాచారం ఇచ్చినా సంఘటనా స్థలానికి చేరుకోలేదు. ఇదే సర్వే నెంబరు మిగతా 2లో



4

# ఆడపిల్లలకు చదువును, శక్తిని అందించండి

### జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత పిలుపు -ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు -30వేల మందికి రూ.450 కోట్ల విలువైన ఆస్తులు పంపిణీ -మూడో బిడ్డ ఆడపిల్ల అయితే రూ.50వేలు నజరానా ప్రకటించిన ఎంపి

**విజయనగరం బ్యూరో, మార్చి 8, మేజర్‌న్యూస్**

ఆడపిల్లలకు మంచి చదువును, తమ కాళ్లపై తాము నిలబడే శక్తిని అందించాలని, రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. ఆడపిల్లలకు ఎటువంటి పరిస్థితులు ఎదురైనా తట్టుకోగల ధైర్యాన్ని, స్థైర్యాన్ని అలవాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక రాజీవ్ క్రీడా మైదానంలో సెర్ప్, మహిళా శిశు సంక్షేమశాఖ, వైద్యారోగ్యశాఖ, మెప్మా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. మహిళలు దేవతలతో సమానమని, తమ కంటే తమ కుటుంబం గురించే ఎక్కువగా ఆలోచిస్తారని అనిత పేర్కొన్నారు. వారి సేవలను, త్యాగాలను గుర్తించి, మహిళా దినోత్సవం ద్వారా వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ఈ సమాజంపై మిగతా 2లో



# మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

### మహిళలు, బాలికల సాధికారత, హక్కులు కోసం మాట్లాడవలసిన అవసరం ఉంది -విద్యా రంగంలో అధికమవుతున్న మహిళల పాత్ర :రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి డా.డోల బాల వీరాంజనేయ స్వామి



**విశాఖపట్నం, మార్చి 8, మేజర్‌న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వికలాంగులు, సీనియర్ సిటిజన్ సంక్షేమ శాఖ మాత్యులు, జిల్లా ఇంచార్జి మంత్రి డా.డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం ఉదయం స్థానిక ఉడా చిల్డ్రన్ ఏరీనాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోల బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రతి నియోజకవర్గం పరిధిలో విజయాలను సాధించిన మహిళలను గుర్తించి వారిని గౌరవించి, మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రోత్సహించాలన్నారు. మహిళల హక్కులు, సమానత్వం, సాధికారత గురించి చర్చించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కు, విద్య, వృత్తి ఉద్యోగ రంగాలలో మహిళలు పురుషులతో సమానంగా ఉన్నత విజయాలు సాధిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇళ్ల పట్టాలను మహిళల పేరునే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మహిళల సంరక్షణకు అనేక చట్టాలు వచ్చాయని, వారిపై దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన చేకూర్చుకునేందుకు షియో ఆటోలను, ద్విచక్ర వాహనాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సంపాదనలో పురుషులతో సమానంగా మహిళలు ఉన్నారని మంత్రి తెలిపారు. మహిళల భద్రత కు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మహిళల భద్రత కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శక్తి యాప్ ను ప్రారంభిస్తున్నారని మంత్రి అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని తెలిపారు.ఆన్లైన్ అమ్మకాల్లో రాష్ట్రం లోని స్వయం సహాయక బృందాలు లింకా బుక్ ఆఫ్ రికార్డ్ సాధించబోతుందని ఇన్చార్జి మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఇంత పెద్ద స్థాయిలో మిగతా 2లో

## సమాజాభివృద్ధిలో కీలకపాత్ర మహిళలదే

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



2 లో

## మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డోలా



2 లో

# మహిళా పారిశ్రామికవేత్తల హబ్‌గా శ్రీకాకుళం

### వెలుగు 2.0తో సరికొత్త లక్ష్యం -మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట :జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**శ్రీకాకుళం, మార్చి 8, మేజర్‌న్యూస్:**

ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడం, రాష్ట్రాన్ని మహిళా పారిశ్రామికవేత్తల హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వెలుగు 2.0 కార్యక్రమాన్ని రూపొందించామని రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాలు శాఖల మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని 80 అడుగుల రోడ్డులోని ఆనందమయి మిగతా 2లో

# పరవాడలో భారీగా కోళ్ళ మృతి

### ఒకే ఫారంలో మృతి చెందడంతో టెస్టింగ్‌కు మృతి చెందిన కోళ్ల పదార్థాలు



**పరవాడ, మార్చి 8, మేజర్‌న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా కోళ్లకు సంక్రమిస్తున్న బర్డ్ ఫ్లూ వ్యాధిపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో పరవాడలో ఒకే కోళ్ల ఫారం లో వేలాదిగా కోళ్లు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. అయితే మృతి చెందిన కోళ్లను ఫారం యజమాని ఒక గదిలో పెట్టి ఉంచడంతో స్థానికులు గుర్తించి వాటిపై పశువైద్య శాఖ ఆరోగ్య శాఖ ,పంచాయతీరాజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలో దిగిన అధికారులు మృతి చెందిన కోళ్ల అవశేషాలను శాంపిల్స్ ను మృత్వికల కారణం కోసం ల్యాబ్ కు పంపించారు. మరోవైపు మృతి చెందిన కోళ్లను ఫారంలోని గుంతను తవ్వి తగిన జాగ్రత్తలతో మృత కోళ్లను కప్పివేయాలని కోళ్ల ఫారం యజమాని మిగతా 2లో

# అగ్ని ప్రమాద బాధ్యులకు..



(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటుకు, కైలాసగిరి కొండపై రాకపోకలు సాగించేందుకు డబుల్ డెక్కర్ బస్సులు త్వరలో ప్రవేశపెట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఇంజినీరింగ్ అధికారులని ఆదేశించారు. తెన్నేటి పార్క్ వద్ద కొత్త గా జిప్ లైనర్, స్కై డైవింగ్ ఏర్పాటు కి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం హెల్త్ అరేనా వాకింగ్ ట్రాక్ ను సందర్శించారు. అక్కడ మరుగుదొడ్లకు, పాడైన వ్యాయామ పరికరాలుకు సత్వరమే మరమ్మతులు చేయాలని, చేయాలని ఆదేశించారు. వాకర్స్ తో మాట్లాడి అక్కడ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కమిషనర్ కె రమేష్, కార్యదర్శి మురళీ కృష్ణ , పర్యవేక్షక ఇంజినీర్ భవాని శంకర్, కార్యనిర్వాహక ఇంజనీర్లు రామరాజు, దుర్గా ప్రసాద్, ఇతర విభాగ అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కాలనీలో యథేచ్ఛగా ప్రభుత్వ భూమి ఆక్రమణలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ భూమిలో ఎటువంటి పట్టా, పొజిషన్ సర్టిఫికెట్, టౌన్ ప్లాన్ లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు చోద్యం చూడడం పలు అనుమానాలకు తావిస్తోంది. అలాగే ఆక్రమణ స్థలంలో నిర్మాణం చేపట్టిన షెడ్లకు నగరపంచాయతీ అధికారులు ఇంటి పన్ను విధించడం ఏమిటని స్థానికులు విమర్శిస్తున్నారు. అక్రమ ఇళ్ల నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్రభుత్వ భూములను పరిరక్షించాలి**

చంద్రబాబు కాలనీలోని సర్వే నెంబరు 60 లో 1.17 ఎకరాల భూమిని పరిరక్షించాలని సిపిఎం నాయకులు కిల్లంపల్లి రామారావు డిటి రవిశంకర్ కి శనివారం వినతిపత్రం అందించారు. నగరపంచాయతీలో 1400 మంది పేదలకు నివాసయోగ్యంకాని కొండపై పట్టాలు ఇచ్చారని, వారికి మైదాన ప్రాంతంలో ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. నగరపంచాయతీలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని పరిరక్షించి పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కనకల పద్మనాభం పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు చదువును, శక్తిని అందించండి

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతున్నారని చెప్పారు. మగపిల్లలకంటే ఆడపిల్లలే నయం అన్న రోజులు వచ్చాయని అన్నారు. మహిళలకు ఎనలేని గౌరవాన్ని ఇచ్చి, వారికి ఆస్తిలో వాటా అందించిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కిందన్నారు. సంతానాన్ని, సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత ప్రస్తుతం మహిళల చేతుల్లోనే ఉందని అన్నారు. పిల్లల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆడపిల్లలతోపాటు, మగ పిల్లలకు కూడా మంచి చెడులను బోధించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, మహిళలు మానవత్వానికి ప్రతిరూపమని, వారే సమాజ శిల్పులని కొనియాడారు. జిల్లా జనాభాలో, ఓటర్లలో మహిళల సంఖ్యే ఎక్కువని చెప్పారు. దీనికి తగ్గట్టుగానే మహిళలకోసమే ప్రభుత్వం పలు ప్రత్యేక పథకాలను, ఆర్థిక సహకారాన్ని అందిస్తోందని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా సుమారు 30వేల మందికి రూ.450 కోట్ల విలువైన వివిధ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఉన్నతి సాధించాలని కోరారు. ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, మహిళల త్యాగనిరతికి, గొప్పదనాన్ని కొనియాడారు. జనాభా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారని, ఈ మేరకు తమ పార్లమెంటు నియోజకవర్గంలో ఇకనుంచీ పుట్టే 3వ సంతానం ఆడపిల్ల అయితే రూ.50వేలు అందజేస్తామని ప్రకటించారు. మూడో సంతానం మగబిడ్డ అయితే ఆవుదూడ అందజేస్తామని చెప్పారు. తన జీవితంలో తన ఉన్నతికి, ఎదుగుదలకు కారణమైన తల్లి, భార్య, ఇతర మహిళా మూర్తులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎస్‌పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ, కేవలం మహిళా దినోత్సవం రోజుకే పరిమితం కాకుండా, మహిళలను నిరంతరం గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆడపిల్లల పట్ల వివక్షత విడనాడాలని, ఈ మార్పు మన కుటుంబం నుంచే ప్రారంభం కావాలని సూచించారు. గత 20 ఏళ్లలో మహిళలు అన్ని రంగాల్లో అడుగుపెట్టి విశేషంగా రాణిస్తున్నారని చెప్పారు. మహిళలు కూడా ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడితే, వారికి స్థైర్యం వస్తుందని, ఆ దిశగా ప్రతీఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విజయనగరం ఎంఎల్‌ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, ఒకప్పుడు మహిళలు ఉపాధ్యాయురాలుగా, నర్సుగా మాత్రమే రాణించేవారని, ఇప్పుడు అన్ని రంగాల్లో వారికి ఎదురు లేకుండా పోయిందని అన్నారు. పూసపాటి వంశంలో మహిళలు చేసిన సేవలను, గొప్పదనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహారాణి అప్పలకొండమాంబ 1904లోనే నెల్లిమర్లవద్ద త్రాగునీటి పథకాన్ని నిర్మించారని, ఘోషా ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేశారని చెప్పారు. తమ మాతృమూర్తి విజయనగరం మొదటి మహిళా మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా, తాము మొట్టమొదటి మహిళా శాసన సభ్యురాలిగా సేవలను అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో తొలి మహిళా ఎస్‌పిగా అరుణా బహుగుణ విజయనగరం జిల్లా నుంచే సేవలను అందించారని తెలిపారు. రాష్ట్ర తూర్పుకాపు ఛైర్‌పర్సన్ పాలవలస యశస్విని మాట్లాడుతూ, మహిళలు ఏ రంగంలో ప్రవేశించినా తోడ్పాటునందించాలని కోరారు. కుటుం సహకారం ఉంటే వారు ఏరంగంలోనైనా రాణించగలరని పేర్కొన్నారు. మహిళలు ఎంతో శక్తిమంతులని, వారు తమ కలలను నెరవేర్చుకొనేందుకు సాయం అందించాలని కోరారు. జెడ్‌పి 5వ స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్, బొబ్బిలి జెడ్‌పిటిసి సభ్యురాలు శాంతకుమారి మాట్లాడుతూ, మహిళల శక్తి సామర్థ్యాలను వివరించారు. వివిధ రంగాల్లో విజయం సాధించిన పప్పు దేవి, సన్యాసమ్మ, కె.అనిత తమ స్వీయ అనుభవాలను వివరించారు. వీరిని మంత్రి అనిత అభినందించారు. స్వర్ణాంధ్ర సాధనపై రూపొందించిన విజనారి పుస్తకాన్ని, ఐసిడిఎస్ రూపొందించిన హెల్ప్‌లైన్ నంబర్ల గోడపత్రికలను ఈ సందర్భంగా మంత్రులు ఆవిష్కరించారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్సును సందర్శించారు. సెర్ప్, మెప్మా, ఎంఎస్‌ఎంఈ, పరిశ్రమలశాఖ, మైనారిటీ సంక్షేమశాఖ, బిసి సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, షెడ్యూల్ కులాల సహకార సంస్థ, చేనేత జౌలిశాఖ తదితర శాఖల ద్వారా వేలాదిమందికి ఆర్థిక సహకారాన్ని, ఆస్తులను పంపిణీ చేశారు. వివిధ రంగాల్లో, ప్రభుత్వ విభాగాల్లో ఉత్తమ సేవలందించిన మహిళలకు, ఉత్తమ మండల సమాఖ్యలకు ప్రశంసా పత్రాలను బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, డిఎంఅండ్‌హెచ్ డాక్టర్ జీవనరాణి, మెప్మా పిడి చిట్టిరాజు, మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఐసిడిఎస్ ఇన్‌ఛార్జి పిడి జి.ప్రసన్న, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ కవిత, ఎల్‌డిఎం నారాయణమూర్తి, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ నూకరాజు, ఇంకా పలువురు ఉన్నాధికారులు, వివిధ రంగాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, మహిళా అధికారులు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో కీలకపాత్ర మహిళలదే

విశాఖపట్నం, మార్చి 8, మేజర్‌న్యూస్

సమాజాభివృద్ధిలో మహిళలదే కీలక పాత్రని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం మద్దిలపాలెం కృష్ణ కాలేజీ రోడ్లో ఉన్న వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, తిప్పల గురుమూర్తి, రెడ్డి వైయస్సార్ సిపి నాయకులు తిప్పల దేవన్, డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, పలువురు కార్పొరేటర్లు వైయస్సార్ సిపి నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని సమాజాభివృద్ధిలో మహిళలదే కీలక పాత్ర అని పేర్కొన్నారు. స్త్రీ లేనిదే జననం లేదు స్త్రీ లేనిదే జగత్తు లేదు యావత్ సమాజానికి మహిళలే మూలమని తెలిపారు. అలాంటి మహిళపై ఇప్పటికీ అక్కడక్కడ అన్యాయాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. మహిళలు ఇటు ఇంటిని చక్కదిద్దుతూ మరో ప్రక్క ఉద్యోగాలు చేస్తున్నారని అంతట ఓర్పు స్త్రీ మూర్తికే ఉందని పేర్కొన్నారు. ప్రతి ఏట మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని, ఈ సందర్భంగా మహిళలందరికీ మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి మహిళలందరికీ సన్మాన కార్యక్రమం తో పాటు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం నారీమణులకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాఖపట్నం, మార్చి 8, మేజర్‌న్యూస్

జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కో–ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ , జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్చార్జ్ మంత్రి డోలా శ్రీబాలవీరంజనేయ స్వామి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు ముఖ్యమంత్రి అయిన తర్వాత మహిళలకు ఆస్తి హక్కును కల్పించారు అని గుర్తు చేశారు. స్థానిక సంస్థలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు అని అన్నారు.మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షిస్తున్నారు. మహిళా సంక్షేమం, సాధికారత లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుంది అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాము. కూటమి విజయంలో మహిళలు కీలక పాత్ర పోషించారు అని ప్రశంసించారు. మహిళ సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని తెలిపారు . కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి తోట రత్నం , జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి , మహిళా ప్రధాన కార్యదర్శి గణగళ్ళ సత్య, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ సుజాత , రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కురిమిన లీలావతి , విశాఖ దక్షిణ నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు కేదారి లక్ష్మి , భీమిలి మాజీ జెడ్పిటిసి బోరా రాధాకుమారి , ముక్కా ఈశ్వరి , ఈసారపు వెంకటలక్ష్మి తదితరులకు మంత్రి బాల వీరాంజనేయ స్వామి గండి బాబ్జి సన్మానించారు.

## మహిళా పారిశ్రామికవేత్తల హబ్‌గా శ్రీకాకుళం

(మొదటి పేజీ తరువాయి)

ఫంక్షన్ హాల్‌లో శనివారం ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా సాధికారతకు ప్రభుత్వం చేస్తున్న కృషిని మంత్రి వివరించారు.

**వెలుగు 2.0 లక్ష్యం..**

ప్రతి ఇంటి నుంచి మహిళా పారిశ్రామికవేత్త "ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడం, రాష్ట్రాన్ని మహిళా పారిశ్రామికవేత్తల హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వెలుగు 2.0 కార్యక్రమాన్ని రూపొందించాం. మహిళల భాగస్వామ్యం లేకుండా ప్రగతి అసాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గట్టిగా నమ్ముతారు. రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో పురుషులతో సమానంగా మహిళల్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం మెరుగైన చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. "మహిళలు ఇంట్లో కూర్చునే మగవాళ్ల కంటే ఎక్కువ సంపాదించే పరిస్థితులను తీసుకువస్తాం. డ్వాక్రా సంఘాలను స్థాపించి దేశానికే ఆదర్శంగా నిలిచాం. వెలుగు పథకం ద్వారా 25 ఏళ్లుగా మహిళలకు ఎన్నో అవకాశాలు కల్పించాం, షూరిటీ లేని రుణాలు " ఇచ్చామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ, పనిచేసే చోట మహిళా ఉద్యోగులు వేధింపులకు గురైతే మహిళా హెల్ప్ లైన్ 181 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. సఖీ కేంద్రం, వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో సమాజంలో మహిళలు, బాలికలు మానసిక, శారీరక హింసలకు గురైతే వెంటనే సంప్రదించాలని, వారికి అవసరమైన సహకారం లభిస్తుందని చెప్పారు. మహిళాభ్యున్నతి కోసం జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నది అన్నారు. ఎమ్మెల్యేలు కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ, పెన్షన్ ప్రవేశపెట్టింది, ఒంటరి మహిళకు పెన్షన్ తెచ్చింది, మహిళల ఆరోగ్యం కాపాడటం కోసం దీపం పథకం తెచ్చింది తెలుగుదేశం పార్టీనే అని అన్నారు. ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు చెప్పారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, గృహిణులు తాము హౌస్ వైఫ్ కాదు హౌస్ మేకర్ అని గర్వంగా చెప్పుకోవాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలు ప్రోత్సాహకాలు పురస్కారాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు.

1674 స్వయం సహాయక సంఘాలకు రూ. 111 కోట్ల 51 లక్షల స్త్రీ నిధి రుణాలు పంపిణీతో పాటు మెప్మా ఆధ్వర్యంలో 129 సంఘాలకు రూ.9.72 కోట్లు బ్యాంక్ లింకేజ్ రుణాలు అందజేశారు. దివ్యాంగ బాలికల చదువుకు ప్రోత్సాహకంగా లాప్ టాప్‌లు, వివిధ రంగాల్లో రాణించిన మహిళలను సత్కరించారు. బీసీ కార్పొరేషన్ ద్వారా బేసిక్ టైలరింగ్ పథకం కోసం రూ. 8.5 కోట్లు విడుదల చేయగా, ప్రధానమంత్రి–అజయ్ పథకం కింద 38 మంది ఎస్సీ లబ్ధిదారులకు రూ. 63 లక్షల విలువైన చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ డిఆర్డిఏ, సెర్ప్, మెప్మా, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం, లీడ్ బ్యాంకు ఏర్పాటుచేసిన పలు స్టాళ్లను పరిశీలించారు. మహిళా డ్రైవర్లకు ఆటోలను అందజేశారు. మహిళా సాధికారతపై అనర్గళంగా మాట్లాడిన జిల్లా మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు గంగమ్మను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, సీపీవో ప్రసన్నలక్ష్మి, ఐసిడిఎస్ పిడి శాంతిశ్రీ, వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాథ స్వామి, డిఆర్డిఏ పీడీ కిరణ్ కుమార్, డిఎంహెచ్వో బాలకృష్ణ, బీసీ కార్పొరేషన్ ఈడీ గెడ్డమ్మ, లీడ్ బ్యాంకు మేనేజర్ కిరణ్ కుమార్, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కే.కవిత, వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఈ.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత ఫెర్టిలిటీ అసెస్మెంట్లు

విశాఖపట్నం, మార్చి 8, మేజర్‌న్యూస్:




ఫెర్టిలిటీ అనేది ఎప్పుడూ ఒంటరిగా ఎదుర్కోకూడని ప్రయాణం. అయినప్పటికీ, చాలా తరచుగా, మహిళలు అంచనాల బరువును భరిస్తారు, వారి శరీరాలు, స్థితి గురించి ప్రశ్నలను ఎదుర్కొంటారు. గైనకాలజిస్ట్ క్లినిక్‌లో కూడా, వారి రిపోర్టులు, వారి జీవనశైలి, వారి పనులపై దృష్టి ఎక్కువగా ఉంటుంది. ఒయాసిస్ ఫెర్టిలిటీ మగవారు ఆడవారి ఇద్దరికీ సైన్స్–ఆధారిత సమగ్ర సంరక్షణ, ప్రత్యేకమైన చికిత్సా ప్రణాళికలను అందించడం ద్వారా ఫెర్టిలిటీ ప్రయాణాన్ని కొత్తగా ప్రదర్శిస్తుందని మీడియా ప్రతినిధి తెలిపారు. అధునాతన డయాగ్నోస్టిక్స్, నిపుణుల సంప్రదింపులు, అత్యాధునిక చికిత్సల అందించడమే కాకుండా, ఒయాసిస్ ఫెర్టిలిటీ మహిళలకు అవసరమైన పరిజ్ఞానంతో ఆలోచన శక్తి కల్పిస్తుందని అదే సమయంలో జంటలు కలిసి సంతానోత్పత్తిని పొందేలా ప్రోత్సహిస్తుందని. ఈ నిబద్ధతను మరింత పెంచడానికి, ఒయాసిస్ ఫెర్టిలిటీ మార్చి 1 నుండి 31 వరకు భారతదేశంలోని అన్ని కేంద్రాలలో ఉచిత ఫెర్టిలిటీ అసెస్మెంట్ ప్రయత్నాన్ని ప్రారంభిస్తోందని. ఇందులో ఉచిత ఎఎమ్హెచ్ పరీక్ష (సిఫారసు చేయబడితే), అన్ని ఫెర్టిలిటీ పరీక్షలు ఉన్నాయిని ఫెర్టిలిటీ ఆరోగ్యంపై కీలకమైన వివరాలను అందిస్తాయన్నారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ అనేది సంతానోత్పత్తి సంరక్షణకు గొప్ప విధానాన్ని అనుసరిస్తుందని భాగస్వాములిద్దరికీ సరైన మద్దతును అందిస్తుందన్నారు. 15 సంవత్సరాల నైపుణ్యంతో, ఒయాసిస్ ఫెర్టిలిటీ పిసిఓఎస్ లేదా పిసిఓడి ఉన్న రోగులకు ప్రయోజనకరమైన డ్రగ్ లేని ఐవిఎఫ్ ఎంపిక అయిన కాపా ఇన్ విట్రో మెచ్యూరేషన్ (ఐవిఎమ్) ను భారతదేశానికి ప్రవేశపెట్టిందని, మహిళల సంతానోత్పత్తి ఆరోగ్యం గురించి అన్ని తెలుసుకొని నిర్ణయాలు తీసుకోవడానికి అవసరమైన జ్ఞానం, సపోర్ట్, సైన్స్–ఆధారిత పరిష్కారాలతో జ్ఞానం కల్పించడానికి కట్టుబడి ఉన్నామని. "ఏ మహిళ ఒంటరిగా ఈ మార్గంలో నడవాల్సిన అవసరం లేకుండా కలిసి ఫెర్టిలిటీ సంప్రదింపులను కోరమని జంటలను ప్రోత్సహిస్తామని. ఒయాసిస్ ఫెర్టిలిటీ కో ఫౌండర్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జి రావు అన్నారు. మరిన్ని వివరాల కోసం లేదా ఉచిత ఫెర్టిలిటీ అసెస్మెంట్ బుక్ చేయడానికి, 1800 300 1000 తో ఒయాసిస్ ఫెర్టిలిటీని సంప్రదించండన్నారు.

## అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు

సారవకోట, మార్చి 8, మేజర్‌న్యూస్:

సారవకోట మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు వైభవంగా ఎంఎంఎస్ అధ్యక్షురాలు తాడేల శాంతి ఆధ్వర్యంలో నిర్వహించారు మహిళలు కు ప్రభుత్వం ఇచ్చిన హక్కులను వినియోగించుకోవాలని మహిళలకు అన్ని రంగాల్లో ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్లాలని మహిళలు పట్ల అందరూ గౌరవించాలని అర్ధరాత్రి వేళలో కూడా మహిళలు ఎక్కడికి వెళ్లినా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వము తగిన భద్రతలు పట్ల నిబంధనలు అమలు చేయాలని ఈ కార్యక్రమంలో మాట్లాడారు ఆటపాటలు తో ముగ్గులు పోటీలు వంటివి ప్రదర్శనలు చేశారు ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస బాబా డ్వాక్రా మహిళా స్వయం శక్తి సంఘ సభ్యులు పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం వేడుకలు జయప్రదం చేశారు.



## మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత






(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక జరుపుకోవడం శుభ పరిణామం అన్నారు. మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఉన్నత స్థితికి చేరేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను చేపడుతుందని, సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల ద్వారా ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా స్థిరపడాలన్నారు. మహిళలకు అనేక పథకాలను అందజేయడం జరుగుతుందని అదేవిధంగా బ్యాంకు లింకేజీ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన %ణ=ణూ% ద్వారా ద్వారా 153 సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు, %వీజూహీూ% ద్వారా1469 సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల మహిళలకు నేడు ఆస్తులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా లో రేపిడో ద్వారా 200 మహిళలు ఉపాధి కల్పిస్తున్నామని, మహిళలకు సెక్యూరిటీ పరంగా మరియు సేఫ్టీ పరంగా ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించగలరని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. భీమిలిపట్నం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళ లేకుండా రోజు పూర్తి కాదని, పురాణాలు, చరిత్ర లో మహిళకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఎంతో మంది మహిళలు సమాజంలో ఆదర్శవంతంగా ఉన్నారని, మహిళకు అన్ని రంగాలలో స్వర్గీయ ఎన్ టి రామారావు సమాన ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. స్వయం సహాయక బృందాల ద్వారా మహిళలు వారి కాళ్ళ పై వారు నిలబడే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు పని చేస్తున్నారని తెలిపారు. విశాఖ పోలీస్ కమిషనర్ శంఖ బ్రాత బాగ్చి మాట్లాడుతూ అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు పని చేస్తున్నారని, దేశ రక్షణ లో మహిళలు ముందుటున్నారన్నారు. పోలీస్ విభాగంలోను మహిళా సిబ్బంది కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు.మహిళల భద్రత కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, మహిళకు ఏ సమస్య ఉన్న నా వ్యక్తిగత నెంబర్ కు ఫోన్ చేయవచ్చుని చెప్పారు. ప్రస్తుతం ఆన్లైన్ మోసాలకు మహిళలు ఎక్కువగా గురవుతున్నారు. మోసాలకు గురైన మహిళలు భయం వదిలి పోలీసుల వద్దకు రావాలి..మీ వ్యక్తిగత విషయాలు గోప్యంగా ఉంచి విచారణ చేస్తామని అన్నారు.మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక జాగ్రత్త తీసుకోవాలన్నారు. ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి ప్రారంభించారు. అనంతరం కళాకారులు, చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు చెక్కులను పంపిణీ చేశారు. తదుపరి వ్యాసరచన పోటీలు, క్రీడలు వివిధ అంశాలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మరియు మెమెంటోలను అందజేశారు. వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులకు మెమెంటోలను బహుకరించారు. అదేవిధంగా కార్యక్రమ ప్రాంగణంలో మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి పరిశీలించారు. చివరగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులలో లబ్ధిదారులకు రాపిడో స్కూటర్లను, ఆటోలను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు శాసనసభ్యులు రామకృష్ణబాబు, సహకార ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ గండి బాబ్జి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ శ్రీమతి ఎం రామలక్ష్మి రాధా, మహిళా శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జి చిన్నయిదేవి, విశాఖ జిల్లా సమాఖ్య అధ్యక్షులు శ్రీమతి వై గంగాభవాని, జిల్లా సమైక్య సెక్రెటరీ శ్రీమతి పి సూరమ్మ, ఇతర జిల్లా అధికారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరవాడలో భారీగా కోళ్ళ మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. పరవాడ కోళ్ల ఫారం లో భారీగా కోళ్లు మృతి చెందిన సంఘటనను బయటపడకుండా ఫారం యజమాని, అధికారులు అనేక జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ బయటకు రావడంతో సోషల్ మీడియాలో మృతి చెందిన కోళ్ల పై వీడియోలు హల్చల్ చేశాయి . పశు వైద్య శాఖ అధికారులు మాత్రం పరవాడ లో కోళ్ల మృతికి బర్డ్ ఫ్లో కాదని అయినప్పటికీ ముందు జాగ్రత్త చర్యలతో భాగంగా సరైన చర్యలు చేపట్టాలని కోళ్ల ఫారం యజమానిని ఆదేశించామని అంటున్నారు. మరోవైపు ఎండిఓ ధర్మారావు ఆధ్వర్యంలో వైద్య శాఖ అధికారులు ,సచివాలయ సిబ్బంది, కోళ్ల ఫారం ను పరిశీలించి మృతి చెందిన కోళ్లను తగిన పద్ధతిలో గొంతులో కప్పివేయాలని తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ,స్థానికులకు ఏ విధమైన ఇబ్బందులు కలిగిన ఫారం యజమానిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## స్వశక్తితో మహిళలు ఎదగాలనేది కూటమి ప్రభుత్వ ధ్యేయం

### మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట, మార్చి 8, మేజర్‌న్యూస్




స్వశక్తితో ప్రతి మహిళా ఎదిగి ఆర్థిక అభివృద్ధిని సాధించే దిశగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. మహిళల అభ్యున్నతే ధ్యేయంగా నాటి టీడీపీ ప్రభుత్వము కృషి చేయగా నేటి కూటమి ప్రభుత్వము అదే కోవలో పని చేస్తున్నాయని ఆమె అన్నారు. శనివారం ఎల్ కోట మండల కేంద్రం లోని మహిళా సమాఖ్య కేంద్రం వద్ద జరిగిన ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమం లో నియోజక వర్గ 5 మండలాల మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ముఖ్య అతిదిగా పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ, టీడీపీ పార్టీ ఆవిర్భవించి అన్న ఎం టి ఆర్ అధికారం లోకి రాగానే మహిళా సాధికారత పై ద్రుష్టి పెట్టి, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, సీఎం చంద్రబాబు గా వున్నప్పుడే మహిళా సమాఖ్య లు ఏర్పాటు చేసి పొదుపు ద్వారా ఆర్థిక స్వావలంబన వైపు అడుగులు వేయించారని, దీపం పథకము ఇతర అనేక పదకాలు మహిళలు అందించి రాజకీయ పదవుల్లో మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు నేటి కూటమి ప్రభుత్వము లో సీఎం చంద్రబాబు మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. అంగన్వాడీ ల ఉద్యోగ వయసు 62 కి పెంచారని అంగన్వాడీ ఆశా వర్కర్లకు గ్రాట్యూటీ ఇచ్చే ఏర్పాటు చేసారని అనేక సంక్షేమ పథకాలు మహిళల పేరున అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల రక్షణకి శక్తీ యాప్ తయారీ తో పాటు అన్ని వేళల రక్షణ అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఒకప్పు డ్వాక్రా మహిళా సంగాల్ని ఎగతాళి చేసిన వారు ఇప్పుడు ఆ మహిళల ఎదుగుథల చూసి ఈర్ష్య చెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమములో అన్ని మండలాల ఏ పీ ఎం లు వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి లక్ష్మి బి శెట్టి అరుణ గన్ను బంగారమ్మ బోనంగి జ్యోతి అంగన్వాడీ సూపర్వైసర్ భాగ్య లక్ష్మి అంగవాడి కార్యకర్తలు ఆశా వర్కర్స్ పొదుపు సంగాల మహిళలు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**మక్కువ, మార్చి 8, మేజర్ న్యూస్ :-**

మండలంలో పాపయ్య వలస గ్రామానికి చెందిన వ్యక్తి గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందారని మక్కువ ఏ ఎస్ ఐ , ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఆయన అందించిన వివరాలు ప్రకారం.. మండలంలో పాపయ్య వలస గ్రామానికి చెందిన సామంతుల స్వామి నాయుడు తండ్రి వెంకటరమణ (29) ఈనెల 6వ తేదీన తన మామగారు మందలించారన్న కారణంగా మనస్థాపంచెంది గడ్డి మందు తాగారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం నాడు ఆసుపత్రిలో మరణించినట్టు తమ భార్య సామంతుల శిరీష మక్కువ పోలీసులకు ఫిర్యాదు చేశారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ, ఎం వెంకటరమణ తెలిపారు.

## జిల్లా స్థాయి “యువత పోరు” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### -జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు





**పార్వతీపురం, మార్చి 8, మేజర్ న్యూస్ :**

పార్వతీపురం నియోజకవర్గం నుంచి యువత పోరు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరారు.కూటమి ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చి అధికారం చేపట్టి ఇప్పటికే సుమారుగా 10 నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ కూడా రాష్ట్రంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పరిస్థితి లేక ఉద్యోగాల కల్పన లేకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను అలానే ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెనల బకాయిలు చెల్లించకుండా, వైద్య విద్యను ప్రైవేటీకరిస్తూ విద్యార్థులను నిలువునా మోసగించిన కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బకాయిలు చెల్లించేలా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈనెల 12వ తేదీన తలపెట్టిన “యువత పోరు” జిల్లా కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజింగి జోగారావు తో కలిసి క్యాంప్ కార్యాలయంలో ఇరువురు కలిసి పార్టీ క్యాడర్ కు సంయుక్తంగా పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువత, విద్యార్థులను భాగస్వాములను చేయాలని తెలిపారు. 12వ తేదీన ఉదయం 10 గంటలకు వైయస్ఆర్ విగ్రహం వద్ద ప్రారంభమై భారీ ర్యాలీగా వెళ్ళి జిల్లా కలెక్టర్లకు మెమోరాండం సమర్పించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విద్యార్థి విభాగ అధ్యక్షులకు పూర్తి సహాయ, సహకారం అందించి, కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి వారిని సమాయత్తం చేయాలి అని పార్టీ ముఖ్య నేతలకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, మూడు మండలాలు మరియు పురపాలక సంఘం పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, బొంగు చిట్టి రాజు, పాలవలస మురళీకృష్ణ మరియు కొండపల్లి బాలకృష్ణ, జిల్లా పార్టీ కార్యదర్శులు, జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికం గా ఎదగాలి

### -పాలకొండ, మేజర్ న్యూస్ ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**పాలకొండ, మేజర్ న్యూస్**



మహిళాభ్యుదయంతో సమాజాభివృద్ధి సాధ్యమని పలువురు మహిళామణులు కొనియాడారు. నగర పంచాయతీ కార్యాలయం లో మెప్మా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో . ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ సమాజమైతే మహిళను ఉన్నతంగా చూస్తుందో ఆ సమాజం అభివృద్ధి వైపు నడుస్తుందన్నారు. మహిళలు రాజకీయాల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని, రాజకీయాల్లో మహిళా ప్రాధాన్యత పెరగాలని అప్పుడే ఆ సమాజం మరింతగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళలు వృత్తి, ఇంటి బాధ్యతల్లో నిమగ్నమై ఆరోగ్యాన్ని పూర్తి విస్మరిస్తున్నారని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఆరోగ్యకరమైన మనసు ఉంటే అన్ని సక్రమంగా సాగుతాయన్నారు. ఇంటికి వెలుగు మహిళ అని ఇంటిని చక్కదిద్దే బాధ్యత తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో లలిత, శ్యామల, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## .రెండవసారి బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న రేవళ్లు మహిళా పోలీస్.

**అల్లూరు జిల్లా, కొయ్యూరు,మార్చి 8 మేజర్ న్యూస్:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రేవళ్లు మహిళ పోలీస్ దుమంతి ఇందిరా ప్రియాంక కు రెండవసారి అరుదైన బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు దక్కింది. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జాయింట్ కలెక్టర్ సమక్షంలో ఇందిరా ప్రియాంక కు శనివారం పాడేరులో కొయ్యూరు సిడిపిఓ విజయ కుమారి చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డు అందజేశారు. అలాగే అల్లూరి జిల్లాలో నలుగురు సచివాలయ పోలీసులకు ఈ అవార్డులు అందాయి.

### ఈనెల10నుంచి యధావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## -మండల తహసీల్దార్ పి బాల వెల్లడి -అర్జీదారులు సమస్యలను పరిష్కార వేదికలో తెలియ జేయాలి- మధ్యాహ్నం 2గంటల వరకు అర్జీలు స్వీకరణ

**గరుగుబిల్లి, మార్చి8, మేజర్ న్యూస్:**



మండల స్థాయిలో జరిగే ప్రజా సమ స్యల పరిష్కార వేదిక (పిజిఆర్ ఎస్) కార్యక్రమం సోమవారం నుండి యదా విధిగా నిర్వహించ నున్నా మని మండల తహసి ల్దార్ పి బాల తెలిపారు. జిల్లాలో ఉత్తరాంధ్ర ఉపా ధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ఇకపై ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరి ష్కార వేదిక జరుగుతుందని చెప్పా రు. ఈవిషయంను ప్రజలు గమ నించాలని కోరారు. సోమవారం మధ్యాహ్నం రెండు గంటల వరకు మనసుంటే ప్రజా సమస్యల పరి ష్కార వేదిక నిర్వహించనున్నామ న్నారు. సమస్యలపై ప్రజలు దర ఖాస్తులు అందజేయాలని తహసి ల్దార్ పి బాల పేర్కొన్నారు.

## వెలుగు వివోఏల ద్వారా పసుపు విక్రయాలు

### -మండల వెలుగు కార్యాలయంకు చేరుకున్న రెండు టన్నుల పసుపు వెలుగు ఏపీఎం శ్రీరాములు



**సీతానగరం 8, మేజర్ న్యూస్:**

మండల వెలుగు ఆధ్వర్యంలో వివోఏల ద్వారా పసుపు విక్రయించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేసినట్లు మండల వెలుగు ఏపీఎం శ్రీరాములు తెలిపారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పాడేరు,అరకు,తదితర ప్రాంతాల్లో పండించిన పసుపును గ్రామపంచాయతీల్లోని వివోఏల ద్వారా విక్రయించేలా వెలుగు అధి కారులకు బాధ్యతను అప్పగించినట్లు. దీంతో శనివారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంకు పసుపు ఉన్నతాధికారులు పంపించడం జరిగిందని గ్రామాల్లోని వివోఏల ద్వారా పసుపును విక్రయిం చడం జరుగుతుందని ఇప్పటికే కొన్ని గ్రామాలలో విక్రయాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు

## కుంతేసు గిరి శిఖర గ్రామంలో 40 క్వింటాళ్ల చింతపండు కొనుగోలు.




**గుమ్మలక్ష్మీపురం, మార్చి 8 (మేజర్ న్యూస్).**

గిరి శిఖర గ్రామమైన గుమ్మలక్ష్మీపురం మండలం, కుంతేసు గ్రామంలో శనివారం గిరిజన సహకార సంస్థ సిబ్బంది ఆధ్వర్యంలో 40 క్వింటాల చింతపండును కొనుగోలు చేశారు. ఈ మేరకు జిసిసి బ్రాంచ్ మేనేజర్ వి. కృష్ణ ప్రసాద్ రావు మాట్లాడుతూ, గిరి శిఖర గ్రామాల నుండి తమ సంస్థ ఆధ్వర్యంలో గిరిజనుల నుండి చింతపండును కొనుగోలు చేసేందుకు తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిరోజు బృందాలుగా ఏర్పడి చింతపండును కొనుగోలు చేస్తున్నామని అన్నారు. కిలో చింతపండును 36 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని ఈ మేరకు గిరిజనులు తమ సంస్థకు చింతపండును అందించి సహాయ పడాలని అన్నారు. బయట మార్కెట్లో ప్రైవేటు వర్తకులకు అమ్మడం వలన తూకాలలో మోసాలు జరుగుతున్నాయి అన్న నేపథ్యంలో గిరిజన సహకార సంస్థకు అటవీ ఫలసయాలను, ఉత్పత్తులను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిసిసి గోదాం సూపర్డెంట్ ఎం.సాంబశివరావు, సేల్స్ మెన్ లు, సిసిపిఎలు పాల్గొన్నారు.

## పాల రైతులు సంక్షేమమే హెరిటేజ్ ధ్యేయం



**రామభద్రపురం మేజర్ న్యూస్**

పాడి రైతులు సంక్షేమం కోసం హెరిటే.. సమస్త ఎల్లప్పుడు కృషి చేస్తుందని ఆ సంస్థ పాక్యుమెంట్ మేనేజర్ ఈతంశెట్టి సన్యాసినాయుడు తెలిపారు మండల పరిధిలోఅరికి తోట హెరిటేజ్ పాల సేకరణ కేంద్రంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడే రైతులకు రేటు విషయంలో కాకుండా సంక్షేమంపై కూడా హెరిటేజ్ సంస్థ దృష్టి సారిస్తుందని అన్నారు ఇందులో భాగంగా ఎన్నో కార్యక్రమాలు రూపొందిస్తుందని అన్నారు ముఖ్యంగా మహిళా పాడి రైతుల అభివృద్ధి కోసం కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చర్యలు తీసుకుంటుందని తెలిపారు కుటుంబం అభివృద్ధిలో మహిళలు కూడా తమ వంతు భాగస్వామ్ ఉండాలని తెలిపారు అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారని కొనియాడారు ఈ సందర్భంగ ఆరికతోట హెరిటేజ్ మహిళా కార్యదర్శి వర్రీ అచ్చయ్యమ్మదృశ్యాలతో సత్కరించి మెమొంటోని అందజేశారు ఈ కార్యక్రమంలో హెరిటేజ్ సూపర్వైజర్ బెవరరామారావు వరి రామ్మూర్తి మహిళా పాడి రైతులు కనకల లావణ్య మరిపి ల పైడిరాజు సదాపు కామేశ్వరి హారిక తదితరులు పాల్గొన్నారు

## ఆసక్తి ఉన్న రంగాల్లో రాణిద్దాం..

### -బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు నడిపేన శశి భార్గవి.



**విజయనగరం, టౌన్ మార్చ్ 8, మేజర్ న్యూస్ :**

కష్టాలను అధిగమించి ఆసక్తి ఉన్న రంగాల్లో మహిళలుగా మనమంతా రాణిద్దాం అని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు నడిపేన శశి భార్గవి పిలుపునిచ్చారు. అంతర్జతీయ మహిళా దినోత్సవాన్ని పురష్కరించుకుని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన ఆమె మహిళలు నేడు అన్ని రంగాల్లో ముందుకు రావాలంటే అందుకు చదువు ఏకైక మార్గమని అన్నారు. ఐతే చదువులో వెనుకబడ్డ విద్యార్థినులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు. చదువు ఒక్కటే జీవితం కాదని, చదువునే జీవితంలో ఏకైక ఆప్షన్ గా చేసుకోవద్దని, ఆసక్తి ఉన్న ఎన్నో రంగాల్లో మహిళలకు నేడు అనేక అవకాశాలు ఉన్నాయని ఉద్ఘాటించారు. బీసీ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా తనకొక అవకాశం లభించదని, తద్వారా మహిళల సమస్యల పట్ల తన గళం వినిపిస్తానన్నారు. ముఖ్యంగా మహిళలకు చట్ట సభల్లో యాభై శాతం రిజ్వేషన్లు అమలైతేనే మహిళలకు సామాజిక స్వావలంబన చేకూరుతుందన్నారు. వీటి సాధన కోసం ఈనెల 12,13 తేదీల్లో ఛలో డిల్లీ కార్యక్రమం బీసీ సంఘం నేతృత్వంలో జరుగుతుందని, ఆ సదస్సులో మహిళా రిజర్వేషన్ల కోసం, ఇతర సమస్యల కోసం మహిళల తరుపున మాట్లాడుతానని తెలిపారు. రాష్ట్రంలో అన్ని విద్యా సంస్థల్లో పర్యటించి విద్యార్థినుల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మహిళలకు రక్త హీనత సమస్య అధికంగా ఉంటుందని, క్లిష్ట సమయాల్లో అటువంటి వారికి అవసరమైన రక్తాన్ని అందించడానికి వీలుగా కార్యక్రమాలు రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో ఆమెతో పాటు బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కోరాడ రవికుమార్ పాల్గొన్నారు.

## చీమల మందు తాగి మహిళ ఆత్మహత్య

**చీపురుపల్లి మార్చి 8 మేజర్ న్యూస్:**




మండలంలోని ముల్లుపేట గ్రామానికి చెందిన చందక రామలక్ష్మి (60 ) అనారోగ్య బాధలతో చీమల మందు తాగి మృతి చెందింది. పోలీసులు ఇచ్చిన వివరాలు మేరకు ముల్లుపేట గ్రామానికి చెందిన రామలక్ష్మి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతుంది. అనారోగ్య బాధలు భరించలేక ఈనెల ఐదున ఇంటిలోనే చీమల మందు సేవించింది. అనంతరం కుటుంబ సభ్యులకు తెలియడంతో చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ప్రథమ చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆమె శనివారం మృతి చెందింది. ఆమె కుమారుడు చందక ఈశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళ హెూంగార్డును సత్కరించిన ఎస్సై వెలమల ప్రసాదరావు



**రామభద్రపురం మేజర్ న్యూస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రామభద్రపురం పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న మహిళహెూంగార్డు హారికను సబ్ ఇన్స్పెక్టర్ వెలమలప్రసాదరావు సత్కరించి చీర గాజులు పండ్లుస్వీటు అందజేసిసత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ తమ విధులను సమర్థవంతంగా నివసిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన అన్నారు రాజ్యాంగంలో పురుషులతో పాటు మహిళలు కూడా సమాన హక్కులు కల్పించిందని అన్నారు ఉద్యోగ రాజకీయ రంగంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిసమానత్వం అయినది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆర్ అప్పారావు హెడ్ కానిస్టేబుల్ నారాయణ పోలీసు నాగార్జున రవి సిబ్బంది పాల్గొన్నారు

## మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**చీపురుపల్లి మార్చి 8 మేజర్ న్యూస్:**




రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన పార్టీలో పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తున్న మహిళా ప్రతినిధులకు సన్మానం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో రాష్ట్రంలో మహిళల రక్షణ కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. ప్రత్యేకించి మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారన్నారు. రానున్న రోజులలో ప్రతి మహిళ ఇంటి వద్ద నుండే వర్క్ ఫ్రం హెూం పేరుతో ఆర్థికంగా బలపడుటకు ప్రభుత్వాలు ప్రణాళికలను సిద్ధం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రౌతు కామునాయుడు, కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ రామచంద్రుడు, గరివిడి మాజీ ఎంపీపీ పైల బలరాం, గరివిడి నాయకులు ఆరిపాక సురేష్, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు దాసరి శివ ప్రసాద్, పార్టీ పార్లమెంటరీ కమిటీ కన్వీనర్ ఆరతి సాహూ, ఎస్సీ సెల్ ప్రతినిధి సబ్బి సోనియా, చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాలకు చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి స్త్రీ శక్తివంతం కావాలి:

## - రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు



బొబ్బిలి, మార్చి 8: మేజర్ న్యూస్:

ప్రతి స్త్రీ మరియు బాలిక సమానత్వం పురోగతి సార్వత్రిక హక్కులు మరియు అవకాశాలను పొందుకొంటూ శక్తివంతం కావాలని రోటరీ జిల్లా చైర్మన్ జెసిరాజు అన్నారు. మహిళా దినోత్సవం నేపథ్యంలో బొబ్బిలి డిఎస్పి శ్రీమతి జి భవ్య రెడ్డిని ఆమె కార్యాలయంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విమెన్ హూ ఇన్స్పైర్డ్ ది వరల్డ్ అనే పుస్తకాన్ని బహూకరించారు. అనంతరం జె. సి. రాజు మాట్లాడుతూ మహిళలే మహారాణులని సమాజ పురోగతి స్త్రీ పైన ఆధారపడి ఉందని అన్నింట అభివృద్ధి సాధిస్తున్నట్లు కనిపించినా ఇంకా అనేక అసమానతులకు ,హింసకు, లైంగిక దోపిడీలకు గురవుతున్నారు. ప్రతి స్త్రీ మరియు బాలికు సమానమైన భవిష్యత్తును సాధికారతను పొందేలా సమాజం చేయుత నందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు సింద్రీ శ్రీనివాస్ రావు ప్రెసిడెంట్ ఎలెక్ట్ శ్రీహరి సర్వీస్ చైర్ సజ్జ అప్పలరాజు సోమేశ్వరరావు మొదలైన వారు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి చెందిన హక్కులు కోసం పోరాటం చేస్తాను: యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు విజయగౌరి



బొబ్బిలి మార్చి 8: మేజర్ న్యూస్:

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి చెందినందుకు చింతించడం లేదని, ఉపాధ్యాయులు సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు.ఈ మేరకు పట్టణంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి చెందిన విద్యారంగ, ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారానికి పోరాటం చేస్తానన్నారు. ఉపాధ్యాయులు మద్దతుతో ఎన్నికల్లో డబ్బులు ఖర్చు చేయకపోయినా విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసిన అభ్యర్థులకు గట్టి పోటీ ఇచ్చామని చెప్పారు. విద్యారంగాన్ని కాపాడేందుకు నిరంతరం పోరాటం చేస్తామన్నారు. సమాజంలో మహిళల పాత్ర కీలకమని, హక్కుల సాధనకు మహిళలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళా హక్కుల కోసం,వేతనాలు కోసం,ఓటు హక్కు కోసం ప్రపంచవ్యాప్తంగా జరిగిన పోరాటాలు త్యాగానికి ప్రతీక ఈ రోజు అని అన్నారు.ఇన్నేళ్ళు గడిచిన మహిళను రెండో శ్రేణి పౌరులుగా చూడటం,హింస, వేధింపులు,విద్యా లేమి, ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత సాధించడంలో వెనుబాటుతనం వంటివి ఈనాటి కి వెంటాడుతున్న సమస్యలుగా ఉన్నాయని అన్నారు.వాటిని ఎదుర్కొని సాధన కోసం కార్యాచరణను వేగవంతం చేయాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడమే ప్రధాన లక్ష్యం గా మహిళా టీచర్లు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.సదస్సు లో మాట్లాడిన కెజబివి స్కూల్ ప్రిన్సిపాల్ స్వప్న,రామభద్రపురం, బొబ్బిలి,సీతానగరం మండలాల మహిళా నాయకులు సుగుణ,శారద, విజయలక్ష్మి,బాలన్యాసమ్మ ,రమణమ్మ ,పద్మజ, లక్ష్మి,అనూష,శుభలక్ష్మి లు మాట్లాడుతూ విద్యారంగం లో మంచి విధానాలు వలనే నైతిక విలువలు,మంచి విద్య వస్తుందని దానికోసం కృషి చేయాలని అన్నారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తు మహిళా టీచర్ల కార్యాచరణలో ఉందని అన్నారు.జిల్లా కార్యదర్శి కేశవరావు, నాయకులు మహేష్, శ్రీనివాస్, కృష్ణ దాసు, మన్యం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, శశిభూషణరావు, శివ మాష్టారు ఐదు మండలాలు మహిళా టీచర్లు పాల్గొన్నారు. అనంతరం సమాజ అభివృద్ధి లో మహిళా టీచర్ల పాత్ర అంశంపై జరిగిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన సుగుణ, స్వప్న, శ్రీదేవి లకు బహుమతులు అందచేశారు.

# మహిళా దినోత్సవం రోజున వెంకటరమణ పౌల్ట్రీ యాజమాన్యం మహిళా కార్మికులకు గిఫ్ట్



చీపురుపల్లి మార్చి 8 మేజర్ న్యూస్:

మహిళా దినోత్సవం రోజున 25 మంది మహిళా కార్మికులను యాజమాన్యం విధులనుంచి తొలగించి తీవ్ర అన్యాయానికి గురిచేసింది. మహిళలలు అని కూడా చూడకుండా మహిళా దినోత్సవం రోజునే వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తూ మండలంలోని కర్లాం గ్రామానికి చెందిన శ్రీ వెంకటరామ పౌల్ట్రీస్ యాజమాన్యం నిరంకుశ ధోరణికి పాల్పడిందని మహిళా కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. యాజమాన్యం నిరంకుశ వైఖరికి నిరసనగా శనివారం సుమారు 25 మంది ఉద్యోగులు నిరసన చేపట్టారు. సి ఐ టి యు నాయకులు అంబళ్ళ గౌరు నాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో బాధిత మహిళా ఉద్యోగులు వారి ఆవేదన వ్యక్తం చేశారు. కర్లాం చుట్టుపక్కల గ్రామాలలో నివసిస్తూ గత 13 ఏళ్లుగా ఇదే కంపెనీలో పనిచేస్తూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్న తమకు బదిలీల పేరుతో కంపెనీ యాజమాన్యం వేధిస్తుందని మహిళలు వాపోయారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని చూడకుండా చదువురాని మమ్మల్ని ఛత్తీస్గఢ్ కి బదిలీ చేయడానికి కంపెనీ యాజమాన్యం కుట్ర పన్నిందని వారు ఆరోపించారు. యాజమాన్యం చెప్పినట్లు బదిలీపై వెల్లకపోతే ఉద్యోగాల నుంచి తొలగిస్తామంటూ యాజమాన్యం వేధింపులకు గురి చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బదిలీ పై వెళ్లకుంటే గేటు బయట ఉండాలంటూ కంపెనీ యాజమాన్యం తమను కంపెనీ నుండి బయటికి నెట్టు వేయడంతో కంపెనీ గేటు వద్దే నిరసన కార్యక్రమం చేపట్టమని వారు వివరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మాకు యాజమాన్యం గొప్ప బహుమతి ఇచ్చింది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం దుర్మార్గపు చర్యల పట్ల రెవెన్యూ డివిజనల్ అధికారిని దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఆమె న్యాయం చేయలేదని మహిళలు ఆరోపించారు. అదే విధముగా పోలీస్ అధికారుల దృష్టికి కూడా తమ సమస్యను తీసుకువెళ్లినప్పటికీ పరిష్కారానికి నోచుకోలేదని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు మండల, జిల్లా స్థాయి కార్మిక శాఖ అధికారులు కూడా తమ గోడు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోయిందని మహిళలు వాపోయారు. యాజమాన్యం తమ పట్ల ఇంత దుర్మార్గంగా ప్రవర్తించడం అన్యాయమనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా చట్ట వ్యతిరేకంగా కంపెనీ యాజమాన్యం పాల్పడుతున్నప్పటికీ అధికారి యంత్రాంగం కూడా నిమ్మకునీరెత్తినట్టుగా వ్యవహరించడం వలన అన్యాయం జరుగుతుందని మహిళలు వాపోయారు. న్యాయం జరిగే వరకూ తమ పోరాటాన్ని ఉధృతంగా కొనసాగిస్తామని మహిళలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ గౌరీ నాయుడు, యూనియన్ అధ్యక్షులు ఇప్పిలి గురు నాయుడు, కార్మికులు పాల్గొన్నారు.

# షిరిడి సాయి శాంతి ధామం లో ఏకాదశ వార్షికోత్సవాలు



గాజువాక ,మార్చి 8 మేజర్ న్యూస్

సమతా నగర్ షిరిడి సాయి శాంతి ధామం లో మార్చి 9 నుంచి 12 వరకు ఏకాదశ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 9వ తేదీ ఆదివారం నాడు ఆలయ అర్చకులు శ్రీనివాస రావు , శాంతారావుల చే బాబా వారికి ఉదయం 5 గంటలకు కాకడ హారతి , సామూహిక ధుని పూజ, బాబా వారికి ప్రత్యేక అలంకరణ ప్రత్యేక పూజలు , సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని, అదేవిధంగా 10వ తారీకు సోమవారం నాడు ఉదయం 5 గంటలకు కాకడ హారతి, ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మల్లేశ్వరరావు బృందం ఆధ్వర్యంలో ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి నామ సంకీర్తన, 11 తేదీ మంగళవారం నాడు కాకడ హారతి, గణపతి పూజ, హెూమాలు సాయంత్రం 4 గంటలకు నక్షత్ర కలశారాధన, ఏడు గంటలకు హరి పద సంకీర్తన బృందం చే కోలాటం, 12వ తేదీ ఉదయం 5 గంటలకు కాకడ హారతి, ఉదయం 6 గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పాలు బియ్యంతో భక్తులు బాబా వారికి స్వయంగా అభిషేకిస్తారని, 10 గంటల 30 నిమిషాలకు మహా కుంభాభిషేకం, మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్న సమారాధన, సాయంత్రం పరస, సంధ్య హారతి ,కోలాటం, రాత్రి వేదాశీర్వచనం, శేజ్ హారతి, ఊంజల సేవ తో ఏకాదశ వారోత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొల్లి సత్యంబాబు, ఉపాధ్యక్షులు బి. రవి శేఖర్, కోశాధికారులు పి .సత్యనారాయణ, బి .రామకృష్ణ, మాజీ అధ్యక్షులు బి. లోకేందర్ రెడ్డి, నక్కా లక్ష్మణరావు, బండి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళాభ్యుదయంతో సమాజాభివృద్ధి

## - జిల్లా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



శ్రీకాకుళం మార్చి 8 మేజర్ న్యూస్ :

మహిళాభ్యుదయంతో సమాజాభివృద్ధి సాధ్యమని పలువురు మహిళామణులు కొనియాడారు. నగరంలోని ఫెయిత్ హెూమ్ లో జిల్లా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 14వ డివిజన్ ఇన్చార్జ్ విబూది సూరిబాబు, మాజీ కౌన్సిలర్ అంబటి లక్ష్మీరాజ్యం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ సమాజమైతే మహిళను ఉన్నతంగా చూస్తుందో ఆ సమాజం అభివృద్ధి వైపు నడుస్తుందన్నారు. మహిళలు రాజకీయాల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని, రాజకీయాల్లో మహిళా ప్రాధాన్యత పెరగాలని అప్పుడే ఆ సమాజం మరింతగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళలు వృత్తి, ఇంటి బాధ్యతల్లో నిమగ్నమై ఆరోగ్యాన్ని పూర్తి విస్మరిస్తున్నారని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ప్రతీ రోజూ కొంత సమయం ఆరోగ్యానికి కేటాయించుకోవాలని, అలాగే వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన మనసు ఉంటే అన్ని సక్రమంగా సాగుతాయన్నారు. మహిళలు నిరంతరం పనిఒత్తిడిలో అనారోగ్యం బారిన పడకుండా విశ్రాంతి తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. ఇంటికి వెలుగు మహిళ అని ఇంటిని చక్కదిద్దే బాధ్యత తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోన్స్ ప్రిన్సిపల్ శశికళ, ఇంగ్లీష్ లెక్చరర్ అన్నపూర్ణ, పీఈటీ నాగరత్నం, మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ బాలామణి, డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ జ్యోతిఫ్రెడరిక్, నవోదయ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ ఆనీ రోజ్, ఆర్పీ జయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ ప్రమీల, జిల్లా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు గంజి ఆర్ ఎజ్రా, గౌరవాధ్యక్షులు పి అప్పన్న, ప్రధాన కార్యదర్శులు కె.ఎన్ మూర్తి, ఆకుల కృష్ణ, మోహన్, శ్రీనివాసరావు, జనార్ధనరావు, గణపతి, రాయి రాము, మణి, సాయి, నీలి కిరణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలక%శీ% : కేఎన్ఆర్



గాజువాక ,మార్చి 8 ,మేజర్ న్యూస్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గాజువాక పాత కర్నవానిపాలెం బిజేపి కార్యాలయంలో కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళలను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ దేశ ప్రగతిలో మహిళలే కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు.గౌరవ ప్రథమైన రాష్ట్రపతి హెూదాలో ద్రౌపది ముర్మూ విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు.మహిళాభ్యున్నతికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు.సన్మాన%శీ% పొందిన వారిలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత కృష్ణవేణి(విద్యారంగం),నిషిత యుగేష్ యాబాజి(కూచిపూడి),రాజనాల పూర్ణ(క్రీడలు),శర్వాని శ్రీనివాసరావు(న్యాయ సేవ),కశిరెడ్డి సుజాత(వైద్య రంగం),కృష్ణవేణి(పౌర సేవ),శిరీష(పత్రికా రంగం)కె.జ్యోతి(సేవా రంగం)కట్టా పద్మ,యువశ్రీ,జీలకర్ర భువనేశ్వరి,ఆర్పీలు ఆదిలక్ష్మి,అనిత,కొంకి వరలక్ష్మీ , శిరీష తదితరులు ఉన్నారు.కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు,తాతారావు,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

గాజువాక , మార్చి 8 , మేజర్ న్యూస్



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య ( ఎన్. ఎఫ్. ఐ. డ బ్ల్యు ) విశాఖ జిల్లా అధ్యక్షురాలు కె. వనజాక్షి అన్నారు . గాజువాక జోన్ 65 వ వార్డు సంజీవ గిరి కాలనీ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. మహిళా సమాఖ్య ప్రతినిధి భూ లక్ష్మి మహిళా సమాఖ్య పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు కె. వనజాక్షి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే మహిళలు అభివృద్ధి చెందుతారని అన్నారు .మహిళలు నేడు విద్య , ఉద్యోగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు .మహిళలు అభివృద్ధి చెందితేనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు . మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పురుషులతో సమానంగా ఎదగాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు పిల్లా పద్మ , సభ్యులు హేమ లత , లక్ష్మి ,బానమ్మ ,భూ లక్ష్మి పాల్గొన్నారు

# నేడు కొత్తకోట సబ్ స్టేషన్ పరిధిలో పవర్ కట్



రావికమతం మార్చి 8 మేజర్ న్యూస్:

మండలంలో కొత్తకోట సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ నందన్ తెలిపారు. దొండపూడి ఫిడర్ విభజన పనులు కారణంగా ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కారణంగా టి అర్జాపురం దొండపూడి, కొత్తపట్నం గంపవానిపాలెం జె. నాయుడు పాలెం తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొయ్యూరులో ర్యాలీ..





కొయ్యూరు మార్చి 8 మేజర్ న్యూస్

:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొయ్యూరు సిఐ వెంకటరమణ మరియు కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మ కెజిబివి పాఠశాల విద్యార్థినీలతో సింగవరం నుండి కొయ్యూరు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఐ వెంకటరమణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగంలో పురుషులతో పాటు మహిళలు కూడా సమాన హక్కులు కల్పించిందని అన్నారు ఉద్యోగ రాజకీయ రంగంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిందాన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలు వినియోగించుకొని మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సీఐ వెంకటరమణ ఆకాంక్షించారు.

# మహిళల రక్షణ కోసం అప్రమత్తంగా ఉంటున్నాం



రావికమతం మార్చి 8 మేజర్ న్యూస్:

మహిళల రక్షణ కోసం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటున్నామని కొత్తకోట సిఐ కోటేశ్వరరావు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తకోటలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళ రక్షణ కోసం అమలలో ఉన్న చట్టాలను పగడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. కాలేజీలు, పరిశ్రమలు, బస్టాండ్ లు వద్ద మహిళలు అవమానాలు ఎదుర్కొనకుండా నిఘా ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రావికమతం ఎస్సై ఎం రఘువర్మ, కొత్తకోట ఎస్సై ఎం. శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థినిలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల చట్టాలపై అవగాహన కల్పించారు.

# సెమిస్టర్ ఫలితాల్లో గాయత్రి డిగ్రీ కాలేజ్ విద్యార్థుల ప్రతిభ



అనందపురం మార్చ్ 8 మేజర్ న్యూస్

ఆనందపురం గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రధాన చార్యులు దుక్క అప్పలరాజు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో కళాశాల డైరెక్టర్ బెల్లం రామకృష్ణ విద్యార్థుల గురించి మాట్లాడుతూ. నిరంతర అభ్యాసన ద్వారా మంచి మార్కులను సాధించవచ్చు అన్నారు. విద్యా నైపుణ్యాలతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు అన్నారు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలంటే డిగ్రీ స్థాయి నుంచి సబ్జెక్ట్ పై నిరంతర సాధన అవసరమన్నారు. సందర్భంగా 3వ సెమిస్టర్ లో ప్రథమ స్థానంలో నిలిచిన కడియం దేవి( బిఎస్సి ), ద్వితీయస్థానంలో నిలిచిన కొట్యాడ రమ్య (బిఎస్సి ) , తృతీయ స్థానంలో లంక విష్ణు కుమార్ అభినందించారు. 5వ సెమిస్టర్ లో తమ్మిన గణేష్ మొదటి స్థానంలో నిలువగా, బూర్ల సాయి లక్ష్మి, దుక్క పావని ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి సునీత, టి పద్మ, సూర్యకుమారి, బంటుబిల్లి సత్యనారాయణ, తాతారావు, అఖిల, ఈశ్వరరావు, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు







**అనకాపల్లిప్రతినిధి, మార్చి 8, మేజర్ న్యూస్:**

మహిళలు ఉత్పాదక యూనిట్లు స్థాపించి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని రాష్ట్ర అబ్కారీ,భూగర్భగనుల శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా శనివారం స్థానిక పెంటకోట కన్వెన్షను హాలులో మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి మహిళా దినోత్సవ కార్యక్రమానికి శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర, పార్లమెంటుసభ్యులు సి.ఎం. రమేష్, జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, వివిధ కార్పోరేషన్ల చైర్మన్లు, శాసనసభ్యులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మహిళలు వారి హక్కులు కోసం అనేక పోరాటాలు, త్యాగాలు అనంతరం 1911 మార్చి 8వ తేదీన మహిళా దినోత్సవంగా సాధించుకున్నారని తెలిపారు. 2025 సంత్సరానికి 'మహిళలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు, సమాన పదవులు' థీమ్ గా మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో కుటుంబాన్ని తీర్చిదిద్దేది మహిళేనని ఆయన తెలిపారు. నేటికి అనేక దేశాలలో మహిళలకు సరైన హక్కులు లేవని, కాని అనేక సంవత్సరాల క్రితమే మహిళలకు పురుషులతో పాటు సమాన అవకాశాలు కల్పించాలని, తండ్రి ఆస్తిలో సమాన వాటాతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు కు దక్కుతుందని తెలిపారు. మహిళలకు విద్యాఅవకాశాలు కల్పిస్తూ దేశంలోనే మొదటిసారిగా మహిళలకు ప్రత్యేకంగా పద్మావతి మహిళా కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని తెలిపారు. ఆయన స్ఫూర్తిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళల ఆర్థిక స్వావలంబనకు స్వయంశక్తి సంఘాలను దేశంలోనే తొలిసారిగా ఏర్పాటుచేయడం జరిగిందని, నేడు రాష్ట్రంలో సుమారు 9 లక్షల స్వయం సహాయక సంఘాలు కోటి మూడు లక్షల మంది సభ్యులతో పనిచేస్తున్నాయని తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకంతో ఉపాధిపొందడమే కాకుండా యూనిట్లు ఏర్పాటుచేసి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నారు. యూనిట్లు స్థాపనకు జిల్లాలో కోడూరు వద్ద 30 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని, ఎవరైనా యూనిట్లు స్థాపనకు ముందుకు వస్తే వారికి రటన్ టాటా ఇన్నొవేషను వారిచే శిక్షణ అందించి, వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. నేడు ప్రభుత్వం మహిళలకు అన్నివిధాలా తోడ్పాటునందిస్తున్నదని ప్రతి కుటుంబానికి గ్రూపు ఇన్సూరెన్స్ ద్వారా 25లక్షల రూపాయలు వెద్యసేవలు అందించుటకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దీపం పథకం అమలు, పెన్షన్లు మొత్తం పెంపు, అన్నకేంటీన్లు తిరిగి ప్రారంభం, ఎన్ ఆర్ ఇ జి ఎస్ ద్వారా 30 వేల రోడ్లు పనులు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మే నెలనుండి తల్లికి వందనం, రైతులకు,మత్స్యకారులకు భరోసా పథకాలు అందించడం ద్వారా త్వరలోనే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగ కల్పనలో భాగంగా సుమారు పదహారు వేల ఉపాధ్యాయుల పోస్టు భర్తీకి మెగా డిఎస్సి నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా శు భాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నేడు మహిళలు అన్ని రంగాలలో నాయకత్వం వహిస్తున్నారని, ప్రస్తుతం జిల్లాను విజయపథంలో నడిపించేది మహిళా అధికారులేనని కొనియాడారు. ప్రతి జిల్లా అధికారులు ఇదేవిధంగా పనిచేస్తే రాష్ట్ర అభివృద్ధికి తిరుగుండదన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి స్వయం సహాయం సంఘాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సంఘాలు బలోపేతమై ప్రభుత్వం నుండి సహాయం కోరకుండా ప్రభుత్వానికే అప్పు ఇచ్చే స్థాయికి ఎదగాలని తెలిపారు. తండ్రికి కుమారుడే కాదు కుమారై కూడా వారసురాలే అని నిర్ణయించి మహిళలకు సమానహక్కులు కల్పించిన మహామనిషి దివంగత ఎన్.టి.రామారావు గారని, వారితో కలిసి పనిచేయడం తమ పూర్వజన్మ అదృష్టమని శాసనసభాపతి తెలిపారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయిపై ఉక్కుపాదం మోపాలని, గంజాయి వ్యాపారం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా పోలీసు సూపరింటెండెంటును కోరారు. పార్లమెంటు సభ్యులు సి.ఎం.రమేష్ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. ప్రతి మహిళ చదువుకోవాలని చదువుకున్న మహిళ ఉన్న కుటుంబం విశ్వవిద్యాలయంతో సమానమన్నారు. నేడు మన జిల్లా మహిళా అధికారుల సారధ్యంలోనే నడుస్తున్నదని తెలిపారు. మహిళల అభివృద్ధికి, వారి హక్కుల సాధనకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని బేటీ పడావో-బేటీ బచావో నినానంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేస్తున్న చట్టసభలలో 33శాతం మహిళా రిజర్వేషను బిల్లుతో రానున్న కాలంలో దేశంలో పార్లమెంటులో 250 మంది, శాసనసభలలో 1500 మంది మహిళా ప్రతినిధులు ఎన్నిక కానున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ మహిళలకు సమాన హక్కులు, సమాన వేతనం కొరకు ఎన్నో పోరాటాలు చేసి మహిళల సమాన హక్కులు సాధించుకున్నామని, అందుకు గుర్తుగా అదే స్ఫూర్తిని కొనసాగించుటకు ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన మహిళలు సమావేశమై మహిళా హక్కులు సాధనకై చర్చించుకోవాలని, మహిళలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్త్రీ పుట్టుకతోనే బలమైనదని, స్త్రీ అద్భుతాలు సృష్టించగలదని, ప్రతి స్త్రీ తనపైన నమ్మకంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు. స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా రాష్ట్రానికి ఆదర్శంగా జిల్లాను విజయ పథంలో నడిపిస్తున్న మహిళా అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నప్పటికి, సమాజంలో 50 శాతం గల మహిళలు వారి శక్తి సామర్ధ్యాలను వినియోగించుకోవాలని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో ఎ.పి. స్టేట్ హౌసింగు కార్పొరేషను చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంటు కార్పొరేషను చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఎ.పి.గవర సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ ఎమ్. సురేంద్ర, రోడ్డు డెవలప్మెంటు కార్పొరేషను చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, కొప్పులవెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషను చైర్మన్ పి.వి.జి. కుమార్, శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు తదితరులు మాట్లాడారు. సమావేశ ప్రాంగణంలో వివిధ మహిళా సంఘాలు, పోలీసులు స్టాల్స్ ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తుహీన్ సిన్హాజాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా, జిల్లా గ్రామీణాభివృది సంస్థ ప్రోజెక్టు డెరెక్టరు కె. శచీదేవి, మహిళా, శిశు సంక్షేమశాఖ ప్రోజెక్టు డైరెక్టరు కె. అనంతలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ ను ఘనంగా సత్కరించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు.



**నర్సీపట్నం మార్చి 8 మేజర్ న్యూస్బీ**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అనకాపల్లి లో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ ను అధికారులు నాయకులు ఘనంగా సత్కరించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నర్సీపట్నంలో గంజాయ్ స్మగ్లర్లను అరికట్టడంలోనూ. కరుడు గట్టిన దొంగలను అరెస్టు చేయడంలోనూ చాకచక్యంగా వ్యవహరించి ఎన్నో కేసులు పట్టుకున్నారు నీతి నిజాయితీలతో పని చేస్తూ లాండ్ ఆర్డర్న నూ కంట్రోల్ చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంలో కృషి చేస్తున్నారు .ఈ సందర్భంగా అందరి మన్నలను పొందినందుకు మహిళా దినోత్సవం సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రులు కలెక్టర్ . విజయ్ కృష్ణన్. జిల్లా ఎస్పీ తదితరులు ఘనంగా సత్కరించారు.

## డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా మహిళలను దినోత్సవ అవగాహన ర్యాలీ

### -విద్యార్థినులకు స్టడీ మెటీరియల్ పంపిణి

**నర్సీపట్నం,మార్చి 8: మేజర్ న్యూస్**





నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తన కార్యాలయంలో సిబ్బందికి డిఎస్పి కుటుంబ తో కలిసి సిబ్బందికి బహుమతులు అందజేశారు. పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి శనివారం విద్యార్థినీలతో భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన కృష్ణాబజారు, అబీద్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ఈ విద్యార్థిని విద్యార్థులు పోలీస్ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ముందుగా అందరికి మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థినీలు లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలని, అప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకుంటా రన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ చైతన్య, టౌన్ సీఐ జీ.గోవిందరావు, ఎస్సైలు జీ.ఉమామహేశ్వరరావు, రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్,



**విశాఖపట్నం జిల్లా మార్చి 8, మేజర్ న్యూస్**

కార్యవర్గ ఎన్నికలు ఈరోజు %ఝూా=చూా% భవన్ లో జరిగినవి. నూతనంగ ఎన్నిక కాబడిన కార్యవర్గ సభ్యుల వివరములు, అధ్యక్షులుగా, ఎస్.ఏ.త్రినాధ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ డి.రాజేంద్ర వర్మ, కార్యదర్శిగా పి.శ్యాం ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఎ.సిద్ధార్థ, కోశాధికారిగా జి.రాజేష్, స్పోర్ట్స్ సెక్రటరీ గా కే.అనిల్ కుమార్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్స్ గా పి.శైలజ, ఎస్.ఏం.జిలాని, జి.కిషోర్, పి.రామారావు, జాయింట్ సెక్రటరీలు గా బి.సుధాకర్, కే.త్రినాధ రావు, ఏం.ఏ.రామారావు , ఏ.గాయత్రీ, ఇ.సి.మెంబెర్స్ గా బి.ఎస్.ఎస్.ప్రసాద్, కే.కళ్యాణ్ వర్మ, ఏం.నవీన్ కుమార్, వి.గౌతం, ఏ.సుభద్ర, సి.హెచ్.ఏ.రాజు, ఇ.ప్రసన్న యాదవమ్మ ఎన్నిక కాబడ్డారు. ఎన్నికల అధికారిగా శ్రీకాకుళం జిల్లా %ఝూా=చూా% అధ్యక్షులు కే.శ్రీరాములు గారు, సహాయ ఎన్నికల అధికారిగా శ్రీకాకుళం జిల్లా %ఝూా=చూా% సెక్రటరీ, బి.వి.వి.యెన్.రాజు గారు, పర్యవేక్షకులు గా %ఝూా=చూా% రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సి.హెచ్.బంగారు రాజు గారు వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో %ఝూాజీూాజ% అమరావతి చైర్మన్ ఎస్.నాగేశ్వర్ రెడ్డి గారు, %ఝూా=చూా% విశాఖపట్నం సిటీ, విశాఖపట్నం డివిజన్ మరియు భీమిలి డివిజన్ కార్యవర్గ సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియచేసారు.

## రాయచోటి ఘటన పై విశ్వహిందూ పరిషత్ ధర్నా.

**లి కొత్తూరు మార్చి 08(మేజర్ న్యూస్ )**



అన్నమయ్య జిల్లా రాయచోటి లో హిందువులపై ముస్లింలు దాడి చేసిన ఘటన కు నిరసనగా ఈ నెల10న విశ్వహిందూ పరిషత్ తలపెట్టిన బంద్ విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండలం లోని నివగాం సిర్లు తల్లి దేవాలయం సందర్శించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాయచోటి లో ఈ నెల 4వ తేదీన వీరభద్రస్వామి ఆలయం పార్వేటి ఉత్సవం లో భక్తులు ఊరేగింపు చేస్తుండగా హిందువుల పై ముస్లిం లు దాడి చేశారని అన్నారు. ఈ సందర్భంగా ముస్లింలను పోలీసులు అదుపు చేయడంలో విఫలమవడమే కాకుండా పక్షపాతి ధోరణితో హిందువుల పై అనుమాషంగా లాటీ చార్జ్ చేసి తీవ్రంగా గాయపరచారని ఆయన ఆరోపించారు.ఈ సందర్భంగా ఉత్సవ విధులు సక్రమంగా నిర్వర్తించని, భాధిత హిందువుల పై తప్పుడు కేసులు పెట్టిన యస్ ఐ ని సస్పెండ్ చేస్తూ, పెట్టిన తప్పుడు కేసులు ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్

## దీపిక ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు



**అక్కయ్యపాలెం మార్చి 8 మేజర్ న్యూస్**

ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజు కుమార్తె శ్రీమతి శ్యామల, దీపిక ఆధ్వర్యంలో కె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు మహిళల దినోత్సవం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా శ్యామల దీపిక జీవీఎంసీ పిడి సత్యవేని కి సత్కరించారు ..ఇందులో భాగంగా జీవీఎంసీ జోన్- 5 ఏపిడి పుణ్యవతి ,ఎమ్మెల్యే సతీమణి సీత సుజాత అనురాధ గారు ,పాల్గొన్నారు ఇందులో భాగంగా ఉత్తర నియోజకవర్గ పెద్ద సంఖ్యలో. మహిళలు పాల్గొన్నారు

## నవోదయం 2.0 ప్రచార రాధాన్ని ప్రారంభించిన జిల్లా ఇంచార్జి మంత్రి కోల్లు రవీంద్ర



**అనకాపల్లి ప్రతినిధి,మార్చి 08, మేజర్ న్యూస్బీ**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా శనివారం స్థానిక పెంటకోట కన్వెన్షను హాలు నందు ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి మహిళా దినోత్సవ కార్యక్రమానికి హాజరు అయిన అనంతరం నాటు సారా రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ సమక్షంలో నవోదయం 2.0 ప్రచార రాధాన్ని జెండా ఊపి ప్రారంభించిన అనంతరం గోడ పత్రికలు, కరపత్రికలను ఆవిష్కరించిన జిల్లా ఇంచార్జి మంత్రి మరియు ఎక్సైజ్, భూగర్భ గనుల శాఖ మంత్రి ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాను నాటుసారా రహితంగా తీర్చి దిద్దేందుకు గ్రామ గ్రామాన ప్రజల్లో నాటు సారాకు వ్యతిరేకంగా చైతన్యం కలిగించేందుకు ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించనట్లు ఆయన అన్నారు .ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ సహాయ కమిషనర్ శ్రీ సూర్జిత్ సింగ్ మాట్లాడుతూ నవోదయ%శీ% 2.0 కార్యక్రమం లో భాగంగా అనకాపల్లి జిల్లాలో ఇప్పటివరకు 202 నాటుసారా కేసులు నమోదు చేసి, 107 మంది ముద్దాయిలును అరెస్టు చేయడమైనిదని, 1022 లీటర్ల నాటు సారా స్వాధీన పరచుకోవడమైందని, నాటు సారా తయారీ లో ఉపయోగించే 69260 లీటర్ల పులిసిన బెల్లము ఊట ను ధ్వసం చేసి, 15289 కేజీల బెల్లమును స్వాధీన పరుచుకున్నామని , 10 వాహనాలును జప్తు చేశామని, అదేవిధంగా 550 మంది పాత నేరస్తులు పై నిఘా ఉంచి వారిపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ జాయింట్ కలెక్టర్ జాహ్నవి అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లా ప్రోహిబిషణ్ మరియు ఎక్సైజ్ అధికారి శ్రీ వి.సుదీర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అనకాపల్లి ఎం.పీ క్యాంపు కార్యాలయం లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 8 ,మేజర్ న్యూస్:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా శనివారం అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి మహిళా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ మరియు అనకాపల్లి శాసనసభ్యులు కొణతల రామకృష్ణ , బిజెపి రాష్ట్రీయ అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాట్లాడుతూ ముందుగా మాతృమూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు ప్రతి మహిళ చదువుకోవాలని చదువుకున్న మహిళ ఉన్న కుటుంబం విశ్వవిద్యాలయంతో సమానమన్నారు. నేడు మన జిల్లా మహిళా అధికారుల సారధ్యంలోనే నడుస్తున్నదని తెలిపారు. మహిళల అభివృద్ధికి, వారి హక్కుల సాధనకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని బేటీ పడావో-బేటీ బచావో నినానంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేస్తున్న చట్టసభలలో 33శాతం మహిళా రిజర్వేషను బిల్లుతో రానున్న కాలంలో దేశంలో పార్లమెంటులో 250 మంది, శాసనసభలలో 1500 మంది మహిళా ప్రతినిధులు ఎన్నిక కానున్నట్లు పేర్కొన్నారు. మహిళలని అత్యంత గౌరవప్రదంగా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిదని, ఎక్కడ మహిళ గౌరవించబడుతుందో ఆ ప్రాంతం ఆ రాష్ట్రం అత్యంత ఆనందదాయకంగా ఉంటుందన్నారు.సొంత చెల్లిని తల్లిని గౌరవించుకోలేని వ్యక్తి పరిస్థితి ఎలా ఉందో ఎన్నికలు తరువాత రాష్ట్రంలో అందరూ స్వయంగా చూశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం అనకాపల్లి జిల్లా బిజెపి మహిళ నాయకులకు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ , రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్ ,అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు , బీజేపీ మహిళా మోర్చా నాయకులు ధనలక్ష్మి , పద్మ తదితరులు పాల్గొన్నారు.

## దువ్వాడపై ఫిర్యాదు చేసిన జనసేన నాయకులు

**సరుబుజ్జిలి, మార్చి 8, మేజర్ న్యూస్**



వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సరుబుజ్జిలి మండల జనసేన నాయకులు పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశారు. జనసేన మండల పార్టీ అధ్యక్షులు పైడి మురళీ మోహన్ కార్యకర్తలతో కలిసి దువ్వాడ శ్రీనివాస్ పై ఫిర్యాదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సింది కోరారు. వారితో పాటు మండల పార్టీ ఉపాధ్యక్షులు తులగపు ధనుంజయ్, సంఘంశెట్టి తేజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిలు పేడాడ రమణ, బొగ్గు అప్పలరాజు, గొల్లపల్లి శ్రీధర్, సతివాడ రామకృష్ణ, మురాల మిన్నారావు, మండల నాయకులు బాణాన భార్గవ్, గదిలి రమణ, నారాయణ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.